విషయము నంబరు: 29.

రి.క.నం.4559/86, ఎఫ్-3,

విషయము:- ప్రణాళికా విభాగము - నగరాభివృద్ధి సంస్థ - విశాఖ పట్నం - నగరపాలక సంస్థ సర్వే నం.10/8 పి, కంచరపాలెం ఏరియా ఆమోదం గురించి.

- - - - - -

విశాఖ నగరపాలక సంస్థ కమీషనరుగారు సర్వే నం.10/8పి, కంచరపాలెం ఏరియాలో ఆర్థికంగా బలహీన వర్గాల వారికోసం హడ్కో వారి ఆర్థిక సహాయంతో గృహనిర్మాణం తలపెట్టియున్నారు. ఆ సదరు లేఅవుటు ఉడా ఆమోదం కోసం పంపారు. ఆ ప్లానులు పరిశీలించిన పిదప, ఆ ఏరియా మాస్టరు ప్లాను ప్రకారం పారిశ్రామిక ఏరియా క్రింద పొందు పరుడ మయినది. అయినా ఆ ఏరియాలో ఇండ్లు అన్నీ పూర్తిగా కట్టి వేశాయి. ఈ స్థలం పరమేశ్వరి సినిమాహాలు ప్రక్కన రెండురోడ్లకు ఆనుకొని ఉన్నది. కావున ఒక నమూనా లేఅవుటును తయారు చేయడ మైనది. ఆ లేఅవుటు వివరములు ఈ క్రింద నుదహరిస్తున్నాం.

| | | | |
|---|---|---|---|
| | లేఅవుటు ఏరియా | | 0.51 ఎకరములు. |
| 1. | ప్లాట్లు ఏరియా | ఎ. 0.25 | 49.02 శాతము |
| 2. | రోడ్లు ఏరియా | ఎ.0.18 | 35.17 " |
| 3. | ఖాళీ స్థలం ఏరియా | ఎ.0.03 | 6.00 " |
| 4. | ప్రస్తుతమున్న బిల్డింగు షాపుల ఏరియా | ఎ. 0.05 | 0.81 " |
| | | ఎ.0.51 | 100 శాతము |

| | |
|---|---|
| ప్లాటు సైజు | 15' ఇంటు 30' |
| మొత్తం ప్లాట్లు | 24 |
| జనాభా | 120 |

ఈ పై లేఅవుటు ఉడావారి ఆమోదము కోసం ఉంచడ మైనది. ఆ పిదప ప్రభుత్వం వారి ఆమోదం స్థల వినియోగం పారిశ్రామికంనుండి నివేశనగా మారు చెందిన తరువాతనే వుడా ఆమోదం ఖరారు చేయడ మైనది.

29.

29.. స్థల ఉపయోగ మార్పునకు ప్రభుత్వమునకు సిఫారసు చేయుటకు తీర్మానించడమైనది.

అధ్యక్షులు.